# ప్రజాస్వామిక గొంతుకలను అణచటానికి బెదిరింపు ఎత్తుగడలు ఆపాలి

**మే** 20వ తేదీన ఢిల్లీ పోలీసులు ఢిల్లీ విశ్వవిద్యాలయ అధ్యాపకుడైన డా॥ రతన్‌లాల్‌ను అరెస్టు చేయటాన్ని సిపిఐ(ఎం-ఎల్) తీవ్రంగా ఖండిస్తోంది. ఒక మేధావి, దళిత హక్కుల ఉద్యమకారుడైన డా॥ రతన్‌లాల్, జ్ఞానవాపి మసీదు విషయంలో సాగుతున్న మతతత్వ రాజకీయాల అహేతుకత్వంపై సామాజిక మాధ్యమమైన ఫేస్‌బుక్‌లో వ్యాఖ్యానం చేయటమే ఆయన చేసిన నేరం. ఈ పోస్టును ఆధారం చేసుకొని సంఘ్‌పరివారసేనల తరఫున మే 18ననే ఢిల్లీ పోలీసులు ఆయనపై ఎఫ్‌ఐఆర్ నమోదుచేశారు.

ఐపిసిలోని 153-ఎ సెక్షన్ ప్రకారం సమూహాల నడుమ శత్రుత్వాన్ని పెంచటం, 295-ఎ సెక్షన్ ప్రకారం, మతపరమైన భావనలకు, గౌరవానికి భంగం కల్గించటం వంటి చర్యలకు పాల్పడ్డాడని ఆయనపై నేరరోపణ చేశారు. సంఘ్‌పరివార్ సేనలే ఒకవైపున జ్ఞానవాపి మసీదు అంశంలో శత్రుత్వాన్ని రెచ్చగొడుతూ, ద్వేషభావాన్ని వ్యాప్తిచేస్తూ, బాబ్రీ మసీదు కూల్చివేత నాటి హింసాత్మక పథకాన్ని ఇతర ప్రాంతాలలో పునరావృతం చేయటానికి ప్రయత్నిస్తూ, మరోవైపున రతన్‌లాల్‌పై ఇలాంటి నేరారోపణలు చేయటం దుర్మార్గం.

డా॥ రతన్‌లాల్‌పై బనాయించిన కేసును రద్దుచేసి, ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

**విశ్వం**

22-5-2022

ప్రధాన కార్యదర్శి,
కేంద్రకమిటీ, సిపిఐ(ఎం-ఎల్)